www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

బుధవారం 12, ఆగస్టు, 2026 8 పేజీలు

## జిల్లాకు సాగు జలాలు ఇవ్వాలి




5లో

# సర్.... సూపర్

**ములుగులో 100శాతం - 2,36,970 మంది ఓటర్లలో 2,09,128 మంది వివరాల డిజటలైజేషన్**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుజిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



2 లో..

భద్రాద్రి న్యూస్ ములుగు : టరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ములుగు నియోజకవర్గంలో ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జూన్ 25వ తేదీన ప్రారంభమైందని తెలిపారు. తొలి దశలో జూన్ 25 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

### క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ విద్యార్థులు

## రాణించేలా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ అంకిత్
పాఠశాలల్లో నాణ్యమైన పౌష్టికాహారం, పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలి
కిన్నెరసాని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల,
యానం బైలు పాఠశాల,
పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలుజిల్లా కలెక్టర్ అంకిత్
పాఠశాలల్లో నాణ్యమైన పౌష్టికాహారం, పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలి
కిన్నెరసాని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల, యానం బైలు పాఠశాల, పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



6లో

## హద్దు మీరుతున్న ఆర్ఎంపీ వైద్యం!




2 లో..

- విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ వినియోగం
- ప్రొఫెషనల్ వైద్యులుగా మారుతున్న ఆర్ఎంపీ డాక్టర్లు
- ప్రవేట్ ఆసుపత్రులతో కమిషన్ దందా
- పట్టించుకోని అధికారులు

చంద్రుగొండ ఆగస్టు 11 (భద్రాద్రి న్యూస్ ): మండలాలతోపాటు జిల్లాలో ఆర్ఎంపీల వైద్యం హద్దు మీరు తుంది.ప్రధమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ప్రొఫెషనల్ వైద్యులు గా మారి చికిత్స అందిస్తున్నారు. మెడిసిన్ చదివిన వారు ఇస్తున్న మందుల గోలీల కంటే కొందరు ఆర్ఎంపీలు ఇస్తున్న యాంటీబయటిక్ ఎక్కువ.వీరిపై ప్రజలకు ఉన్న గుడ్డి నమ్మకమే కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెస్తుంది. జ్వరం వచ్చిన, అనారోగ్యం పాలైన రెండు ఇంజక్షన్లు వేసి అవసరం లేకున్నా సెలైన్లు తోపాటు, యాంటీబయోటిక్స్ అంటగట్టి అందించిన కాడికి లాగుతున్నారు. కేవలం ప్రధమ చికిత్సకు మాత్రమే పరిమితం కావలసిన ఆర్ఎంపీలు నర్సింగ్ హోమ్ తరహాలో బెడ్లు వేసి మరీ ట్రీట్మెంట్ చేస్తున్నారు.

# హద్దు మీరుతున్న ఆర్ఎంపీ వైద్యం



**మొదటి పేజీ తరువాయి**

**– విచ్చలవిడిగా యాంటీబయటిక్స్ వినియోగం**

గతంలో వైద్యాధికారులు ప్రాథమిక చికిత్స కేంద్రాలలో తనిఖీలు చేసి పరిమితికి మించి అధిక డోసు ఇస్తున్న కొన్ని కేంద్రాలను గుర్తించి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినా మారని కొందరు ఆర్ఎంపీలు యాంటీబయాటిక్ తో పాటు ,స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రిఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది.కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్నా ఇష్టం వచ్చినట్లు మందులు రాయటం తోపాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లు ఇస్తున్నారు. ఆర్ఎంపీల వద్దకు వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిమానాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరు ఆర్ఎంపీలు, పీఎంపీలు క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాపులు, పాథాలజి ల్యాబ్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు.

**– ప్రవేట్ ఆసుపత్రులతో కమిషన్ దందాలు**

కొందరు ఆర్ఎంపీలు ఖమ్మం ,కొత్తగూడెం, హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రవేట్ ఆసుపత్రులతో కుమ్మక్కై ఆసుపత్రుల ఏజెంట్లుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ రక్త పరీక్ష లాబ్ తో కుమ్మక్కై ప్రజల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు. ప్రథమ చికిత్స కోసం వచ్చిన వారికి లేని రోగాన్ని అంటగట్టి తాము ఏజెంట్ గా పనిచేస్తున్న ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారు. సదరు ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు. ఏజెంట్లకు ఒక పేషంటు రిఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40 నుంచి 50% కమిషన్ ఇస్తున్నారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్న ఇలాంటి ఆర్ఎంపీలు, పీఎంపీలు పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా నిబంధనను అతిక్రమించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు పీఎంపీలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పలువురు కోరుతున్నారు.

# సర్.... సూపర్

మొదటి పేజీ తరువాయి

అనంతరం జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, డిజిటలైజేషన్ ప్రక్రియను ములుగు నియోజకవర్గంలో నూరు శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు.

ములుగు నియోజకవర్గంలో మొత్తం 2,36,970 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,09,128 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 88.25 శాతంగా ఉందని పేర్కొన్నారు.

మిగిలిన 27,842 మంది ఓటర్లను అన్‌కలెక్టబుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 8,354 మంది మరణించిన వారు, 4,015 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 14,207 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 1,219 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని వెల్లడించారు. అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారి శాతం 11.75 శాతంగా ఉందన్నారు.

డిజిటలైజేషన్ పూర్తయిన 88.25 శాతం, వివిధ కారణాలతో అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన 11.75 శాతం కలిపి ములుగు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# సి.బి.ఎస్.ఇ జాతీయ పోటీలకు 'హార్వెస్ట్' విద్యార్థి

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 11 (భద్రాద్రిన్యూస్ ):**



సి.బి.ఎస్.ఇ క్లస్టర్ గేమ్ ను 'ఏలూరు' లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని కాంస్య పతకాలు సాధించమేకాక అండర్ 19 బాలుర విభాగంలో మోహిత్ కృష్ణ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం 'మంగళవాం ం' ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుండి 9వ తారీఖు వరకు సి.బి.ఎస్.ఇ 7వ క్లస్టర్ గేమ్స్ ఏలూరులోని సి.ఆర్. రెడ్డి పబ్లిక్ స్కూల్ లో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలకు తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి సుమారు 40 పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా అండర్-17 బాలుర విభాగంలో తమ విద్యార్థులు నిరుపమ్ (9వ తరగతి), చేతన్ (8వ తరగతి), ధృవ్ (6వ తరగతి) టీమ్ ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ను సాధించపారు. అలాగే అండర్ 19 బాలుర విభాగంలో అనాస్ ఫాజుల్లా (10వ తరగతి), మానస్ వర్ధన్ (12వ తరగతి), మోహిత్ కృష్ణ (12వ తరగతి) లు కూడా టీమ్ ఈవెంట్ లో బ్రాంజ్ మెడల్ను సాధించపారు. మోహిత్ కృష్ణ, వ్యక్తిగత విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి అక్టోబర్ లో వడోదర (గుజరాత్) లో జరగబోయే జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ఎంపికయ్యారని తెలియజేశారు. మంగళవారం 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి మాట్లాడుతూ సి.బి.ఎస్.ఇ. క్లస్టర్ గేమ్స్ లో విజేతలయిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూ పోటీతత్వాన్ని పెంపొందించడానికి చదువుతోపాటు ఇతర క్రీడాంశాలకు కూడా తగిన ప్రాధాన్యాన్ని ఇస్తూ జాతీయ వేదికలపై హార్వెస్ట్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను నిలిపేలా వారికి ప్రత్యేక శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన శిక్షకులచే శిక్షణ ఇప్పించడం వల్లనే వెళ్ళిన ప్రతీచోట పతకాలు సాధింస్తున్నామని, విద్యార్థులను విజేతలుగా నిలవడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మోహిత్ కృష్ణ జాతీయ స్థాయిపోటీలలో కూడా రాణించి మంచి ప్రతిభ కనబరచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వీరికి శిక్షణ ఇచ్చిన టేబుల్ టెన్నిస్ కోచ్ అలీ ని అభినందించారు.

# డొంకలన్నీ బిటి రోడ్లుగా...

**డిప్యూటీ సీఎం ముందుచూపుతో**

**మారుతున్న గ్రామీణ ప్రాంతాలు**

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 11 (భద్రాద్రిన్యూస్ ):-**





ప్రభుత్వం డొంకలో రోడ్డు వేయనీయకుండా నాగులవంచ గ్రామం లో రైతును రెచ్చగొట్టి తనని అత్మహత్యత్నానికి ప్రేరేపించటం వంటి పనుల చెయ్యటం దురదృష్టకరం అని ,అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తూ రాజకీయ రంగు పులుముతున్న ఇతర పార్టీల నాయకుల ఉచ్చులో పడొద్దని రైతులకు, మండల కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి

చింతకాని మండలంలో రూ.200 కోట్లతో గ్రామీణ లింకు రహదారుల అభివృద్ధి లో భాగంగా రేపల్లెవాడ – – లక్ష్మీపురం -- పొద్దుటూరు గ్రామాల మధ్య (5.2 కిలోమీటర్ల బీటీ రోడ్డు రూ.6.80 కోట్ల )రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరయిన నిధులతో కొనసాగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. చింతకాని మండలంలో గ్రామాల మధ్య రాకపోకలను మెరుగుపరిచేందుకు, రైతులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు సుమారు రూ.200 కోట్ల విలువైన గ్రామీణ లింకు రహదారులు వివిధ గ్రామాలకు మంజూరై, నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంటే, కొన్ని రాజకీయ శక్తులు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని వారు ఆరోపించారు. రోడ్ల నిర్మాణం వల్ల రైతులకు, గ్రామీణ ప్రజలకు కలిగే ప్రయోజనాలను పక్కనపెట్టి, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టడం సరికాదన్నారు.గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

గతంలో ఎప్పుడు జరగని స్థాయిలో చింతకాని మండలంలోని గ్రామాలకు లింకు రోడ్ల నిర్మాణం జరుగుతుండటాన్ని చూసి ఓర్వలేని కొన్ని రాజకీయ శక్తులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు.

అభివృద్ధి పనులకు రాజకీయ రంగు పులమకుండా, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ,మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు కన్నెబోయిన గోపి యదవ్ ,ఖమ్మం మర్కెట్ కమిటి మజి వైస్ చైర్మన్ మడుపల్లి బాస్కర్,మండల అదికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ,జిల్ల కాంగ్రెస్ పార్టి ప్రధాన కార్యదర్శి కొప్పుల గొవిందరావు ,మత్కేపల్లి మర్కెట్ కమిటి డైరెక్టర్ బందెల నాగర్జున , నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కంచుమర్తి రామకృష్ణ , కాంగ్రెస్ నాయకులు మడుపల్లి రాం ప్రసాద్ ,మడుపల్లి చిన్న నాగేశ్వరరావు ,మడుపల్లి వెంకటేశ్వర్లు, బొర్ర శ్రీనివసరావు, రైతులు పాల్గున్నారు

## పోలీస్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 11 (భద్రాద్రిన్యూస్ ):-**



ఖమ్మం పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన కార్యవర్గంగా ఎన్నికైన పోలీసు అధికారులకు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించి ఏర్పడిన నూతన కార్యవర్గం మంగళవారం పోలీస్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసేలా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు.

బి. హేమనాథ్ – అధ్యక్షుడు,కె. జగదీష్ – ఉపాధ్యక్షుడు

వి. సురేష్ – ఉపాధ్యక్షుడు,బి. వీరభద్రం – కార్యదర్శి

కె. సుధాకర్ – సంయుక్త కార్యదర్శి,బి. అప్పారావు – నిర్వహణ కార్యదర్శి,టి. నరసింహారావు – కోశాధికారి

ఈసీ సభ్యులు :వై. వెంకటేశ్వర్లు ,వి. హరికృష్ణ ,కె. సురేష్

టి. జమలయ్య ,ఎన్. ఎడుకొండలు ,టి. రేణుక

కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి




**పెండింగ్‌లో ఉన్న రూ. 10,840 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల దోపిడీ, పుస్తకాల దందాను అరికట్టాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్**

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 13వ తేదీన నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు అందాల్సిన రూ. 10,840 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థుల చదువులు, తదుపరి విద్యా అవకాశాలపై ప్రభావం పడుతోందని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారాన్ని మోపుతున్న విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.పుస్తకాల పేరుతో జరుగుతున్న దందాను అరికట్టాలని అన్నారు. విద్యార్థులను పుస్తకాలు, నోట్‌బుక్స్,తమ దగ్గర కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం ద్వారా తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని తెలిపారు. ఈ విధానానికి స్వస్తి పలికేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఫీజు బకాయిల పేరుతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను కళాశాలల యాజమాన్యాలు నిలిపివేయకుండా, విద్యార్థులకు వారి సర్టిఫికెట్లను వెంటనే అందించేలా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదని అన్నారు.ఈ సమస్యలన్నింటిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ 13వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని కొప్పుల రవీందర్ తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్, పవన్ కుమార్,నరేష్, భార్గవ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి సుందర బాబు రైటింగ్ పాడ్స్ వితరణ.



**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు కు విశ్రాంత ఉద్యోగి సుందర బాబు మూడు రైటింగ్ ప్యాడ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా సుందర బాబు గారు మాట్లాడుతూ కార్యాలయంలో టేబుల్స్ పై వ్రాయుట ఇబ్బందిని గ్రహించి ఈ మూడు రైటింగ్ ప్యాడ్స్ ను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు సుందర బాబుకు అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆల్ పెన్షనర్స్ కార్యాలయానికి మూడు రైటింగ్ ప్యాడ్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## నిధులు మంజూరైనా స్థలం లేక నిలిచిన వీఓ భవన పనులు

**సర్పంచ్, వీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం**



**వెంకటాపురం, ఆగస్టు 11:( భద్రాద్రి న్యూస్):**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తుగూడెం గ్రామపంచాయతీలో వీఓల సమావేశ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే కేటాయించాలని గ్రామ సర్పంచ్ మడే భీమేశ్వరి, వీఓ కోడారి జ్యోతి మంగళవారం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని, అయితే స్థలం లేకపోవడంతో పనులు ప్రారంభించలేకపోతున్నామని వారు తెలిపారు. గ్రామస్తులకు అనుకూలంగా ఉండే ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వెంటనే కేటాయించాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన తహసీల్దార్ గ్రామస్తులకు అనుకూలమైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి త్వరలోనే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ

**– జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ.**

**– పెద్ద ఎత్తున జరిగిన ర్యాలీలో కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ రావు**

**కొత్తగూడెం అర్బన్ ,ఆగస్టు 11( భద్రాద్రిన్యూస్ ):**

వందేమాతరం... వందేమాతరం... నినాదాలతో కొత్తగూడెం పట్టణ వీధులు మార్మోగిపోయాయి. కేంద్ర, రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీలో ప్రజలందరినీ భాగస్వాములు చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ శుభసమయాన్ని పురస్కరించుకుని, ప్రధాని నరేంద్ర మోదీ, బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకత్వాల పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ పెద్ద ఎత్తున జరిగింది. మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీదర్ రెడ్డి జాతీయ జెండాను ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ తిరంగా యాత్ర వందలాదిమంది విద్యార్థిని విద్యార్థులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్, అండర్ గ్రౌండ్, సింగరేణి సూపర్ బజార్ సెంటర్ లేదుగా గణేష్ టెంపుల్ సెంటర్, ఓల్డ్ డిపో సెంటర్, గోధుమ వాగు బ్రిడ్జి పైనుండి లక్ష్మీదేవి పల్లి వరకు జరిగింది. అయితే ఈ యాత్ర ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరాలి అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తిరంగా ర్యాలీని విజయవంతం చేయడానికి భారీ ర్యాలీలు, తిరంగా యాత్రలు చేపట్టడం జరిగింది. దేశభక్తిని పునరుద్ఘాటిస్తూ, 'వికసిత భారత్', "ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్" సంకల్పాన్ని చాటిచెప్పడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని బిజెపి నేతల పేర్కొన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండాను దేశవ్యాప్తంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, నియోజకవర్గ కేంద్రాలలో బిజేవైఎం, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంతో భారీ తిరంగా ర్యాలీలు, బైక్ యాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ ఈ 'తిరంగా యాత్ర' ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితమైనది కాదన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలను విస్మరించి భారతీయులందరూ ఐక్యంగా పాల్గొనాల్సిన జాతీయ పండుగన్నారు. "మన త్రివర్ణ పతాకం భారతదేశ ఆత్మగౌరవానికి, ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకని పేర్కొన్నారు.ఈ తిరంగా యాత్ర ద్వారా జాతీయ సమైక్యతను చాటి చెప్పడం జరుగుతుందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, భోగి కృష్ణ, బిక్షపతి, హర్ ఘర్ తిరంగా కన్వీనర్ గోపి, కో కన్వీనర్ కోల హరీష్, నరేష్, జిల్లా కార్యదర్శులు పుణ్యా నాయక్, మురళి, దురిశెట్టి కుమార్, వీర మధుసూదన్, భీమల్ జైన్, జిల్లా కోశాధికారి ముకుంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు భాగ్యలక్ష్మి, భూక్య దివ్యశ్రీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మోహనకృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు భూక్య స్వాతి, కిషన్ మోర్చా అధ్యక్షులు దుర్గా శ్రీనివాసరావు, కృష్ణ ఓబిసి మోర్చా అధ్యక్షులు జటంగి కృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చాపల మడుగు రాకేష్ బాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జటంగి కృష్ణ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు రహీం, మీడియా కన్వీనర్ రామారావు, దార్మిక సెల్ కన్వీనర్ కస్తూరి సుధాకర్, లేబర్ సెల్ కన్వీనర్ గుమలాపురం సత్యనారాయణ వివిధ మండలాధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు విద్యార్థి, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీ సత్య**

**భద్రాచలం,ఆగస్ట్ 11 (భద్రాద్రిన్యూస్):**

భద్రాచలం పట్టణాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి--భద్రాచలం ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎస్‌బీఐ చర్ల రోడ్ బ్రాంచ్ ఎదుట జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీ సత్య మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఆర్. రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు డా. గోళ్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, ఎస్‌బీఐ చర్ల రోడ్ భద్రాచలం క్యాష్ ఆఫీసర్ మల్లారెడ్డి, గౌతమి, మోహిని, భార్గవ్, అజిత్, ఎస్‌బీఐ సిబ్బంది, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, దాతలు, వృక్ష ప్రేమికులు, స్థానికులు పాల్గొన్నారు.



భద్రాద్రి న్యూస్
బుధవారం 12, ఆగస్టు, 2026

# నాయి బ్రాహ్మణుల హక్కుల కోసం ఐక్య పోరాటం







### ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్లు కేటాయించాలి సెలూన్ షాపులకు విద్యుత్ రాయితీ బకాయిలు వెంటనే చెల్లించాలి

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా సమావేశంలో నాయకుల డిమాండ్

**కొత్తగూడెం టౌన్ ,ఆగస్టు 11( భద్రాద్రిన్యూస్ ):**
నాయి బ్రాహ్మణుల హక్కుల సాధన, సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయం శేషగిరి భవన్‌లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా సమావేశం ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర నాయకులు, జిల్లా గౌరవ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల ప్రతినిధులు, నియోజకవర్గ, డివిజన్ కమిటీ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు, వందలాది మంది సభ్యులు హాజరయ్యారు. జిల్లాలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, సెలూన్ వృత్తి అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

### ఐకమత్యంతో హక్కుల సాధనకు పోరాడాలి

జిల్లా గౌరవ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులందరూ ఐకమత్యంతో తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల పట్ల వివక్ష చూపుతోందని వారు ఆరోపించారు.

అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే నాయి బ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణుల సమగ్ర అభివృద్ధి కోసం కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### సెలూన్ షాపులకు విద్యుత్ రాయితీ అమలు చేయాలి

నాయి బ్రాహ్మణుల ప్రధాన జీవనాధారమైన సెలూన్ వృత్తిని ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు కోరారు. సెలూన్ షాపులకు ప్రభుత్వం ప్రకటించిన విద్యుత్ రాయితీకి సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో కొత్తగా సెలూన్ షాపులు ఏర్పాటు చేసుకునే నాయి బ్రాహ్మణులకు విద్యుత్ సౌకర్యంతో పాటు సబ్సిడీ కల్పించాలని కోరారు. పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్, మండల, జిల్లా పరిషత్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా సెలూన్ షాపులను కేటాయించాలని అన్నారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోలను పకడ్బందీగా అమలు చేస్తూ సెలూన్ షాపులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

### నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలి

ఇళ్లు లేని నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని నాయకులు కోరారు. నాయి బ్రాహ్మణ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాజకీయంగా కూడా నాయి బ్రాహ్మణులు అభివృద్ధి చెందేందుకు స్థానిక సంస్థల్లో ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, మండలాలు, జిల్లా స్థాయిలో నాయి బ్రాహ్మణులకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

### సంఘాన్ని బలోపేతం చేయాలి

సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు సమైక్యంగా ఉద్యమించాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడిపైనా ఉందని పేర్కొన్నారు.

సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆర్థికంగా స్థిరంగా ఉన్న పెద్దలు, జాతి పెద్దలు తమ ఉదారతను చాటుకుని విరాళాలు అందించాలని కోరారు. సంఘం ఆర్థికంగా, సంస్థాగతంగా బలపడితేనే నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

### అవమానిస్తే చట్టపరంగా పోరాడాలి

సమాజంలో సంఖ్యాపరంగా తక్కువగా ఉన్న నాయి బ్రాహ్మణులను ఎవరైనా కులం పేరుతో అవమానకరంగా దూషించినట్లయితే నిశ్శబ్దంగా ఉండకుండా చట్టపరంగా పోరాడాలని నాయకులు సూచించారు. ప్రభుత్వం పేర్కొన్న నిబంధనల ప్రకారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని, ప్రతి ఒక్కరూ తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాయిష్టాలను గుర్తించి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్య ద్వారానే నాయి బ్రాహ్మణ కుటుంబాల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

### సంఘ బలోపేతానికి కృషి చేయాలి: కోశాధికారి

జిల్లా కోశాధికారి ముక్తేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘాన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు భాగస్వామ్యం కావాలని, నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలని అన్నారు.

### కొత్తగూడెం మండల కమిటీ నియామకం

సమావేశం అనంతరం జిల్లాలోని వివిధ మండల, డివిజన్, జిల్లా కమిటీలకు ఎన్నికైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా కొత్తగూడెం మండల అధ్యక్షులుగా జనగామ వంశీ, ప్రధాన కార్యదర్శిగా కురిమెళ్ళ వేణు నియమితులయ్యారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జనగామ వంశీ, కురిమెళ్ళ వేణు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం మండల పరిధిలో నాయి బ్రాహ్మణులను ఐక్యంగా సమీకరించి సంఘాన్ని బలోపేతం చేస్తామని, నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

### ఘనంగా జరిగిన సమావేశం

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అరసవిల్లి వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉబ్బనపల్లి కాశయ్య, కురిమెళ్ళ శంకర్, రాష్ట్ర సీనియర్ నాయకులు గుడివాడ వీరభద్రం, రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు, రాచకొండ శ్రీనివాస్, మంతెన రాఘవులు, ధనాల కొండయ్య, గండేటి సూర్యనారాయణ, జంపాల సారంగపాణి, జిల్లా కోశాధికారి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సమావేశ నిర్వాహకులు, ఆహ్వాన సంఘం తరఫున చుంచుపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కడియాల శ్రీనివాస్, మండల కనకరాజు, కడియాల లాలయ్య, సిద్దు, ఉప్పర్ల నవీన్, రవి తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది నాయి బ్రాహ్మణులు సమావేశంలో పాల్గొని సంఘం ఐక్యతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. నాయి బ్రాహ్మణుల హక్కుల సాధన, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం భవిష్యత్‌లో మరింత ఐక్యంగా ఉద్యమించాలని సమావేశం పిలుపునిచ్చింది.

# సిఎంపిఎఫ్ అధికారుల సంయుక్త ప్రయాస్




**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 11 (భద్రాద్రి న్యూస్):**
సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం సింగరేణి ఉద్యోగుల , కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సిఎంపిఎఫ్ రీఫండ్/పెన్షన్ క్లెయిమ్‌లను జ-జూా=జూ అప్లికేషన్ లో పొందుపరిచే ప్రక్రియపై అవగాహన కలిపించటానికి సింగరేణి- సిఎంపిఎఫ్ఓ సంస్థలు సంయుక్తముగా కొత్తగూడెం రీజియన్ లోని కొత్తగూడెం, ఇల్లందు , మణుగూరు ఏరియాల పర్సనల్, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారులతో మరియు సంబంధిత సిబ్బందితో ప్రయాస్ మరియు సమాధాన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ ౚ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లు వంశీధర్ కుసుంభ, ఎం.కనకమ్మ హాజరైనారు.

ఈ సందర్భముగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బొగ్గు గని ఉద్యోగులకు సంబందించిన పెన్షన్ మరియు పిఎఫ్ క్లెయిమ్ లను వేగవంతముగా జ-జూా=జూ అప్లికేషన్ ద్వారా పరిష్కరించటం ఈ ప్రయాస్ మరియు సమాధాన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని, సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరికి జ-జూా=జూ అప్లికేషన్ పై అవగాహన కల్పించటం తో పాటు రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఒప్పంధ కార్మికులకు సంబందించిన వివరాలను కూడా నమోదు చేయాలని , పెన్షన్ మరియు పిఎఫ్ క్లెయిమ్ ల సెటిల్మెంట్ ల విషయం లో ఎటువంటి జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.

అనంతరం ప్రయాస్ మరియు సమాధాన్ సమావేశంలో సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లు శ్రీ వంశీధర్ కుసుంభ మాట్లాడుతూ జ-జూా=జూ ద్వారా రీఫండ్/పెన్షన్ క్లెయిమ్‌లను తప్పులు లేకుండా సకాలంలో సమర్పించడం, రిటర్న్ చేయబడిన క్లెయిమ్‌లను నిర్ణీత సమయంలోపు సమర్పిచాలని, డిసెంబర్, పదవీ విరమణ చేయబోయే సభ్యులకు సంబంధించి ాూచీచీజుశఖ=జు- ××× సమర్పిచాలని, జ-జూా=జూలో ఎఎ స్టేట్‌మెంట్‌లు మరియు ౹ూా-5ని అప్‌లోడ్ చేయడం, జ-జూా=జూలో కాంట్రాక్టర్ కార్మికుల ప్రధాన డేటాను ఏర్పాటు చేయటం,జ-జూా=జూ సభ్యుల లాగిన్ గురించి ఉద్యోగులకు అవగాహన కల్పించాలనేవంటి అంశాలపై సుదీర్ఘముగా చర్చించి జ-జూా=జూ లో ఉద్యోగుల రీఫండ్/పెన్షన్ క్లెయిమ్‌లు సమర్పించే ప్రక్రియలో ఎదుర్కొనే సందేహాలను ఏరియా వారీగా చర్చించి వారికి సలహాలను మరియు సూచనలను చేశారు.

ఈ సమావేశంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ ౚ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లు వంశీధర్ కుసుంభ, ఎం.కనకమ్మ తో పాటు ఏజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డిజిఎం(పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డిజిఎం(ఎఫ్‌డఎ) సిహెచ్.రమేష్, సీనియర్ పిఓ లు ఎం.మురళి, జి.సుధాకర్, కే.శ్రీనివాస్, సిఎంపిఎఫ్ ఆసిస్టంట్ కమిషనర్ పి.చిరంజీవి, మరియు ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు చేరువైన వైద్య సేవలు

**ముత్తారం గ్రామంలో విస్తృతంగా ఆరోగ్య పరీక్షలు**

**62 మందికి హెల్త్ చెకప్ లు ,72 మందికి ఎక్స్ రే స్క్రీనింగ్ నిర్వహించారు**



**వెంకటాపురం, భద్రాద్రి న్యూస్:**
వెంకటాపురం మండలం అలుబాక పంచాయతీ పరిధిలోని ముల్తారం గ్రామంలో ఇంటింటి మరియా సర్వే, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య బృందాలు గ్రామంలో పర్యటించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాయి. గ్రామస్తుల్లో జ్వరం, దగ్గు, శ్వాస సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులు తదితర సమస్యలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సర్వేలో మొత్తం 62 మందికి హెల్త్ చెకప్‌లు, 72 మందికి ఎక్స్‌రే స్క్రీనింగ్ నిర్వహించారు. అనుమానం ఉన్న వారికి మందులు పంపిణీ చేసి, అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసి చేపించుకోవాలి

**ఐఆర్ అండ్ పిఎం జిఎం జి.వి.కిరణ్ కుమార్**



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 11 (భద్రాద్రి న్యూస్):-**
కేంద్ర ప్రభుత్వ రంగ ఎల్‌పిజి సరఫరా కంపెనీలైన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ , ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ల ఇ-కేవైసీని పూర్తి చేయడం తప్పనిసరి అని పేర్కొంటూ నోటీసులు జారీ చేసిన నేపథ్యం లో సింగరేణి సూపర్ బజార్ ఎస్ సి సి సి స్టోర్స్ లిమిటెడ్ ద్వారా ఎల్‌పిజి గ్యాస్ తీసుకునే వినియోగదారులు అందరూ కూడా ఇ-కేవైసీని పూర్తి చేయాలని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం జి.వి.కిరణ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున సింగరేణి సూపర్ బజార్ (ఎస్ సి సి సి స్టోర్స్ లిమిటెడ్) ద్వారా ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ , ఎల్‌పిజి సరఫరాకు సంబంధించిన ఇ-కెవైసి ప్రక్రియను 16 ఆగస్టు, 2026 లోగా పూర్తి చేయాలని కోరడమైనది. ఇందుకోసం వారు వెంటనే సింగరేణి సూపర్ బజార్ అధికారులను సంప్రదించడం ద్వారా గానీ, లేదా పైన పేర్కొన్న గ్యాస్ సరఫరా కంపెనీల అధికారిక యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అప్‌డేట్ చేసుకోవడం ద్వారా గానీ అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాలో రివ్యూ సమావేశం





**కొత్తగూడెం సింగరేణి ,ఆగస్టు11 (భద్రాద్రి న్యూస్):-**
సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డైరెక్టర్ (పి అండ్ పి) కె .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సీ.హెచ్. వెంకటరమణను డైరెక్టర్ (పి అండ్ పి) శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని గనుల వారీగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ప్రాజెక్టుల పురోగతి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు నాణ్యత, రవాణా, యంత్రాల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాల అధికారులు తమ విభాగాల పురోగతిని డైరెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు గనుల అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని సూచించారు. కార్మికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సింగరేణి సంస్థ లక్ష్యాల సాధనకు సమష్టి కృషితో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం సీ.హెచ్. వెంకటరమణ, ఎస్.ఓ టు జీఎం ఎం. గోవిందరావు, ఏజెంట్ పీవీకే రామ్ భరోస్ మహాతో, ఫైనాన్స్ (ఏజిఎం) బిబత్స, ,ఏజీఎం (సివిల్)రామకృష్ణ , డిజిఎం (ఐఈడి) యోహాన్, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ , పర్సనల్ మేనేజర్ శ్రీ ఎల్. తిరుపతి, మరియు ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వందే భారత్ అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక..

**-సంచలనాత్మక కథనాలకు కేరాఫ్..**

**-నాడు డాక్టరేట్,నంది అవార్డు.. నేడు వందే భారత్ అవార్డు.. -వెల్లువెత్తుతున్న అభినందనలు..**

**-ప్రస్తుతం పీపుల్స్ డైరీ ఖమ్మం ప్రతినిధిగా విధులు**



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 11 ( భద్రాద్రిన్యూస్):-**
ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ వందే భారత్ జాతీయ అవార్డుకి ఎంపికయ్యారు.. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 13 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ విధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల ఆగష్టు 15వ తేదీన శనివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి లోని పైడి జయరాజు ప్రివ్యూ థియేటర్ 2వ అంతస్థు లో జరిగే వందే భారత్ అవార్డు పురస్కారం కార్యక్రమంలో ప్రముఖ సినీ గీత రచయిత జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. వందే భారత్ జాతీయ అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

# జిల్లాకు సాగు జలాలు ఇవ్వాలి

**వెంగళరావు ప్రాజెక్టు ఆయకట్టును పెంచాలి**

**వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి**

**పెండింగ్ పోడు పట్టాలు అందించండి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష**

**చంద్రుగొండ ,ఆగస్టు 11 (భద్రాద్రిన్యూస్ ):**
జిల్లా గోదావరి జలాలను వేరే ప్రాంతాలకు తరలించే ముందు స్థానికంగా ఉన్న భూములకు సాగునీరం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మంగళవారం మండలానికి చేరుకుంది. స్థానిక ప్రధాన సెంటర్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అపారమైన సహజ వనరులను ప్రభుత్వం కారు చౌకగా దోచుకుపోతోందని మండిపడ్డారు ప్రధానంగా గోదావరి జలాలను స్థానిక భూములకు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న వెంగళరావు ప్రాజెక్టు మరమతుల పూర్తి చేసి మూడు వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని చెప్పారు. దశాబ్దాల క్రితం వలస వచ్చిన ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా పాలకులు అడ్డుపడటం సిగ్గుచేటని రాజ్యాంగం కల్పించిన హక్కులను వాళ్ళకి వర్తింపచేస్తూ వాళ్ల పిల్లల భవిష్యత్తు కోసం కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూముల వ్యవహారంలో అటవీ అధికారి శ్రీనివాసరావు మృతి బాధాకరమే అని, సిపిఐ గా శ్రీనివాసరావు మరణ వ్యవహారాన్ని తాము ఖండించామని తెలిపారు. కానీ దానిని బూచిగా చూపించి పోడుదారులపై దౌర్జన్యాలు దాడులు చేయటం సరికాదని ఇప్పటికైనా జిల్లాలో మిగులు పోడుదారులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోవాలాకి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికుల జీవనం దుర్భరంగా మారిందని గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందని కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెడుతోందని అన్నారు తద్వారా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్ర కుమార్, డి వెంకన్న, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమాలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దసురు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, రాఖ ఫహీం, గార్లపాటి రామనాథం బోర్ర కేశవులు జడ శ్రీను రామ లక్ష్మయ్య ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్ తదితరులు పాల్గొన్నారు






భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం 12, ఆగస్టు, 2026

## కారేపల్లి జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

**పిడిఎస్‌యూ, పీవైఎల్ డిమాండ్**



**కారేపల్లి, ఆగస్టు భద్రాద్రి న్యూస్ ):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కళాశాలలో సరిపడా అధ్యాపకులు, తరగతి గదులు, ప్రయోగశాల సహాయకులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని విభాగాల విద్యార్థులకు ఆంగ్లం పాఠ్యాంశం రోజుకు రెండు పీరియడ్లు మాత్రమే బోధిస్తున్నారని పేర్కొన్నారు. రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, గ్రంథాలయం, సైకిల్ నిల్వ స్థలం, భోజనశాల, ప్రహరీ గోడ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు కుమార్, ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివానాయక్ పాల్గొన్నారు.

## గండుగులపల్లి ఈ ఎం ఆర్ ఎస్ లో 'మన ఎమ్మెల్యే --మన బడి'కు శ్రీకారం

**డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎమ్మెల్యే జారే పిలుపు**




**భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11:** గండుగులపల్లి తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విద్యాయాత్ర--మన ఎమ్మెల్యే మన బడి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం తరగతి గదులు, హాస్టల్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి టిఫిన్ చేస్తూ వారి సమస్యలు, చదువు విశేషాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇదప్ప, ట్రైనింగ్ కలెక్టర్ ఎం. మురళి, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఎంఈఓ జగపతిరావు, సీఐ నాగరాజు, ఎస్ఐ రాజేష్, మాజీ సర్పంచ్ మడకం రాజేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్, పీహెచ్ డాక్టర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలి

**.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కార్మికులు వినతి పత్రం అందజేత**

**.పిఎఫ్ సౌకర్యం కల్పించి 14 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలి**



**వైరా, ఆగస్టు 11, (భద్రాద్రి న్యూస్ )**

వైరా నియోజకవర్గ పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వైరా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు పెంచాలని వినతిపత్రాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా పట్టణ సుందరీకరణ, అభివృద్ధిలో ముందుకు పోవాలంటే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత చాలా ఘనమైనది అని, స్పెషల్ డ్రైవ్ కార్మికులు, శానిటేషన్ విభాగం నుండి బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుత వేతనం 10,500 రూపాయలు అక్షరాల అందుకుంటున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా, అన్ని రేట్లు పెరగటం వలన పారిశుద్ధ్య కార్మికుల జీవనం చాలా దయనియంగ మారిందని, అందుకే మిమ్మల్ని అందరిని దృష్టిలో పెట్టుకొని జీవో 14 ప్రకారం గా ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాల నుండి ఇన్సూరెన్స్ కల్పిస్తామని, 14 జీవోను సవరించి, వేతనాలు పెరిగే విధంగా కురిచి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు కాపామురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వుండ్రు శ్యాంబాబు, వైరా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వేతన డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

## మధిర మారుతుంటే... కమల్ రాజుకు కడుపుమంట!

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే చిల్లర రాజకీయాలు: మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత**

**మధిర ఆర్సీ (భద్రాద్రి న్యూస్):**

మధిర మారుతుంటే.. అభివృద్ధి పరుగులు పెడుతుంటే.. మాజీ ఎమ్మెల్యే కమల్ రాజుకు కడుపుమంట మొదలైందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుంటే వాటిని జీర్ణించుకోలేకే కమల్ రాజు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మధిర నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని సుజాత ఆరోపించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని గత పాలకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రజల సమస్యలపై పోరాడాల్సింది పోయి, తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధిర నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని తెలిపారు. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులతో పాటు పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మధిరకు నిధులు, అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయని పేర్కొన్నారు. పేదల ఇళ్లను కూల్చి వారి కన్నీళ్లకు కారణమైన



చరిత్ర బీఆర్ఎస్ పాలకులదేనని సుజాత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల సంక్షేమం గురించి మాట్లాడే ముందు గత పదేళ్ల పాలనలో ఏం జరిగిందో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. అభివృద్ధి పనుల పేరుతో కమీషన్లకు పాల్పడింది ఎవరో ప్రజలకు తెలుసని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సుజాత హెచ్చరించారు. మధిర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టిపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలకు మాటలతో కాకుండా అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతామని సుజాత పేర్కొన్నారు. మధిరలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. మధిరను మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## రాబోయే రోజుల్లో జిల్లాలల్లో లైన్స్ క్లబ్ ట్రస్ట్ ఏర్పాటు

**.సేవే సమాజానికి మూలం డాక్టర్ కాపా మురళీకృష్ణ**

**.లైన్స్ క్లబ్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు- కాపా**

**వైరా ఆగస్టు 11,( భద్రాద్రి న్యూస్)**

వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ పాత బస్టాండ్ సెంటర్లో మహిళ లైన్స్ క్లబ్ ఆఫ్ ఆవని ఆధ్వర్యంలో లయన్ సెక్రటరీ సుగ్గల మాధవి విజయ్ దంపతుల కుమార్తె లిఖిత పుట్టినరోజు పురస్కరించుకొని మంగళవారం వంద మందికి పైగా అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు సేవ చేయటం మించిన భాగ్యం వేరే లేదని అన్నారు. సమాజంలోని దారిద్రియ రేఖకు దిగువన ఎంతో మంది జీవిస్తున్నారని, కనీసం వారి కోసం సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ నిర్వహించాలని, అదేవిధంగా రానున్న రోజుల్లో జిల్లాల్లో లయన్స్ క్లబ్ క్లబ్ ట్రస్టును ఏర్పాటు చేసి క్లబ్ లో ఉన్న సీనియర్ సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, ప్రమాద భీమ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళా లయన్స్ క్లబ్ సేవనందించడంలో ఉంటుందని, ముందు కూడా సురికైనా పాత్ర వహించాలని, ఈరోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అవని మహిళ సభ్యులను అభినందించారు. కుమారి లిఖితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ఎల్ సి ఎఫ్ ఐ జిఈటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావు, రీజియన్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు, రీజియన్ సెక్రెటరీ వై.బుచ్చి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాద్ రావు, మాది నేను సునీత, లైన్స్ క్లబ్ ఆఫ్ అవని అధ్యక్షురాలు గద్దెనీరజ, సెక్రటరీ సుగ్గల మాధవి, కోశాధికారి కొదుమూరి భాగ్యలక్ష్మి, లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు కొల్లా రాంబాబు, సెక్రటరీ కొదుమూరు రవి, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు ఉయ్యూరు రామకృష్ణ, లయన్స్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, మాదినేని దుర్గా ప్రసాద్, వదినేపల్లి చక్రవర్తి, నాలా నాగేశ్వరరావు, అవని మహిళా సభ్యులు నాగమల్లేశ్వరి, సునీత, శేషు, రజిని, విజయలక్ష్మి, శ్రీవాణి, విజయ రాణి, శ్రావణి, అరుణ తదితరులు పాల్గొన్నారు

## వైరాలో నిరుపేద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు- ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**వైరా, ఆగస్టు 11(భద్రాద్రి న్యూస్ )**

వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిరుపేద లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంది అని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అని, వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు ఉచిత బస్సు



సౌకర్యం, పెన్షన్లు, రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సబ్సిడీపై యంత్ర పరికరాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇలాంటివి ప్రభుత్వాన్నించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తుందని అన్నారు. అనంతరం నిరుపేద ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా యూనిఫామ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారాములు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పమ్మి అశోక్, దొడ్డ పుల్లయ్య, గుమ్మా రోశయ్య, మచ్చ బుజ్జి, గ్రామ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకుల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలి





**పాల్వంచ, ఆగస్టు 11( భద్రాద్రి న్యూస్):-**
పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామం, యానం బైలు, రాజాపురం ప్రాంతాల్లోని పాఠశాలలు, పల్లె దవాఖాన, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల, యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, యానం బైలు పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజలకు అందుతున్న విద్య, క్రీడా శిక్షణ, వసతి, భోజనం, వైద్య సేవలు, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం తదితర సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో సేవల అమలును స్వయంగా పరిశీలించారు.

కిన్నెరసాని గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, లైబ్రరీ, క్రీడా ప్రదేశాలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భవనాల పరిస్థితి, ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, అందుతున్న సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

తరగతి గదుల్లో విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్ వారి విద్యా ప్రగతిపై ఆరా తీశారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర విద్యా సామగ్రి అందాయా, తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా, ఉపాధ్యాయులు బోధనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వంటశాలను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యత, తయారీ విధానం, వంటశాల పరిశుభ్రత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

క్రీడా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న క్రీడా శిక్షణపై కూడా జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులు ఏయే క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు, ఆయా క్రీడల్లో వారి ప్రతిభ ఎలా ఉంది, వివిధ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారా, అవసరమైన క్రీడా సామగ్రి అందుబాటులో ఉందా అనే వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ అందించాలని, అవసరమైన క్రీడా సామగ్రిని అందుబాటులో ఉంచాలని సూచించారు. క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించాలని అన్నారు.

అనంతరం యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం మెనూను పరిశీలించగా, ఆ రోజు మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

అనంతరం పాఠశాల తరగతి గదులు, ఆవరణ, పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ పాఠశాల ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.

తదుపరి యానం బైలు పల్లె దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పల్లె దవాఖానలో ప్రజలకు అందుతున్న ప్రాథమిక వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. పల్లె దవాఖానలో నిర్వహిస్తున్న రక్త పరీక్షల నమూనా వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పల్లె దవాఖానలోని ఔషధ నిల్వలను పరిశీలించిన కలెక్టర్ మందుల లభ్యత, నిల్వలు, పంపిణీ వివరాలతో పాటు మందుల గడువు తేదీలను తనిఖీ చేశారు. గడువు ముగిసిన మందులు వినియోగంలోకి రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రోగుల వివరాలు, వైద్య సేవలు, రక్త నమూనా,మందుల నిల్వలు, మందుల పంపిణీ తదితర వివరాలను సంబంధిత రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పల్లె దవాఖానకు వచ్చే ప్రతి రోగికి అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్య సేవలతో పాటు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పల్లె దవాఖాన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు అనుకూలమైన వాతావరణంలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

అనంతరం కిన్నెరసాని గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపురం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు నిద్రిస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా కేంద్రంలో అందుతున్న సదుపాయాలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, విద్యా కార్యకలాపాల వివరాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు, వారికి ప్రతిరోజూ అందిస్తున్న ఆహార మెనూ, పౌష్టికాహార పంపిణీ, గుడ్ల పంపిణీ తదితర వివరాలపై ఆరా తీశారు.

అనంతరం చిన్నారులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆహార నాణ్యత, తయారీ విధానం, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు అందిస్తున్న గుడ్లు, ఇతర పౌష్టికాహార పదార్థాల నిల్వలను పరిశీలించి వాటి నిల్వ విధానం, అందుబాటులో ఉన్న పరిమాణం, వినియోగానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అర్హులైన ప్రతి చిన్నారికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రంలోని తరగతి గది, పరిసరాలు, వంట ప్రాంతం, తాగునీటి సదుపాయాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వారి ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పాఠశాలలు, క్రీడా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజలకు అందించే భోజనం, పౌష్టికాహారం, విద్య, వైద్య సేవలు, మందులు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని సంస్థలను తరచూ సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని, లోపాలు గుర్తించిన వెంటనే వాటిని పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు, చిన్నారులు, ప్రజల నుంచి వచ్చే సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి ప్రాధాన్యతతో పరిష్కారం చూపాలని సూచించారు.

ఈ ఆకస్మిక తనిఖీలలో తహసీల్దార్లు ధారా ప్రసాద్, ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం వీకే వర్క్‌షాప్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### – వీకే వర్క్‌షాప్ కార్మికులను కలిసిన నూతన ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య

**కొత్తగూడెం అర్బన్, (భద్రాద్రి న్యూస్) :** కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌ను నూతన ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లోని అన్ని సెక్షన్ల కార్మికులు, పిట్ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వర్క్‌షాప్ హెచ్‌ఓడీ క్రిస్టోఫర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు. వర్క్‌షాప్‌లో మ్యాన్‌పవర్ పెంపు, కార్మికులకు ప్లే డేలు, పీహెచ్‌డీలు పెంపు, క్యాంటీన్ హాల్ ఏర్పాటు, ఎలక్ట్రీషియన్లకు రైన్‌కోట్లు, ప్యాంట్, షర్ట్ అందజేత, ఈఓటీ యంత్రాలను త్వరగా సమకూర్చడం వంటి డిమాండ్లను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మహిళా కార్మికుల కోసం ప్రత్యేక రెస్ట్‌రూమ్, ఇండోర్ కార్మికులకు రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికుల భద్రత, సౌకర్యాల విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గట్టయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై వర్క్‌షాప్ హెచ్‌ఓడీ క్రిస్టోఫర్ సానుకూలంగా స్పందించారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శిగా ఎన్నికైన గట్టయ్యకు అభినందనలు తెలిపారు. వర్క్‌షాప్ సమస్యలపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్క్‌షాప్ ఇంజినీర్లు డీవైఎస్ఈలు శంకర్, అనిల్‌కుమార్, ఉపేందర్‌బాబు గట్టయ్యను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని సెక్షన్లకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన బ్రాంచ్ కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధుకృష్ణ, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుమ్మడి మురళి, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ మెంగని రోషన్, పిట్ కమిటీ సభ్యులు సిద్దిరాల రాజకుమారస్వామి, పీఆర్‌సీ రెడ్డి, నరేష్, ప్రభాకర్, పరశురాములు, కస్తూరి రమేష్, అనూష, వెంకటదుర్గ, వసంతిక, రమణ, సంధ్యారాణి, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, ఈశ్వర్, మహేష్, యాకుబుద్దీన్, టీఆర్ఎస్ రాజు, రాజయ్య, బొజ్జ వెంకటస్వామి, అత్తహర్ పాషా, దుర్గ, హరీష్, సామ్యూల్ సుధాకర్, గోపాల్, వెంకట్, ఐఎస్ చిరంజీవి, సమ్మయ్య, తుమ్మల శ్రీనివాస్, మురళి, రమేష్, బాబాదిన్, కిరణ్, సలిగంటి శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, రహీం పాషా, ప్రకాష్, ప్రవీణ్, కళ్యాణ్, కుమార్, ఎల్లయ్య, అభిషేక్, ఉమామహేశ్వరరావు, జాన్సన్, గౌస్, అజ్గర్, రాజలింగయ్య, మోహన్, జయరాజు, చంద్రశేఖర్, చందూలాల్, యేసురత్నం, మోహన్‌లాల్, కిషన్, గోపీనాథ్, ప్రభాకర్, ట్రేడ్ అప్రెంటిస్‌లు పాల్గొన్నారు.

## కారేపల్లి అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి

### సీఎస్ఆర్ జీఎంను కలిసి సమస్యలను వివరించిన పీఎస్ఆర్ మండల యువజన అధ్యక్షుడు జర్పుల ధోనీ నాయక్

**కారేపల్లి, ఆగస్టు 11(భద్రాద్రి న్యూస్ ):**



కారేపల్లి మండలంలోని గ్రామాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల ద్వారా మరింత ప్రాధాన్యత ఇవ్వాలని పీఎస్ఆర్ మండల యువజన అధ్యక్షుడు జర్పుల ధోనీ నాయక్ కోరారు. ఈ మేరకు సీఎస్ఆర్ జనరల్ మేనేజర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండల పరిధిలోని గ్రామాల్లో మౌలిక వసతుల కొరత, అభివృద్ధి పనుల అవసరం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై సీఎస్ఆర్ జీఎంతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి మండలంలోని గ్రామాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎస్ఆర్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎస్ఆర్ జనరల్ మేనేజర్ గ్రామాల అభివృద్ధితో పాటు యువత సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ స్వరాజ్ పాల్గొన్నారు.

భద్రాద్రి న్యూస్
బుధవారం 12, ఆగస్టు, 2026

# జోష్ జోష్ గా... పూర్వ విద్యార్థుల సమ్మేళనం




– రవి బాలనికేతన్ హైస్కూల్ 1999--2000 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ మీట్ ఘనంగా నిర్వహణ

– 70 మందికి పైగా పూర్వ విద్యార్థులు, 10 మందికి పైగా ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సమ్మేళన సందడి

భద్రాద్రి కొత్తగూడెం(భద్రాద్రి న్యూస్ ప్రతినిధి):
కొత్తగూడెంలోని రవి బాలనికేతన్ హైస్కూల్ 1999--2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ మీట్ అత్యంత వైభవంగా ఆత్మీయంగా భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది.
ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, మాజీ ఉపాధ్యాయుల మధ్య 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ అనుబంధాన్ని పునరుద్ధరించిన ఒక అపూర్వమైన వేడుకగా నిలిచింది.
ఈ కార్యక్రమానికి 70 మందికి పైగా పూర్వ విద్యార్థులు, 10 మందికి పైగా మాజీ ఉపాధ్యాయులు, అలాగే పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

**25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై..**

1999--2000 బ్యాచ్ పాఠశాల విద్యను పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సిల్వర్ జూబ్లీ సమ్మేళనాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాలు నగరాలు దేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా ప్రయాణించి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై చేరడంతో కార్యక్రమం మొత్తం నవ్వులు ఆత్మీయ పలకరింపులు, కౌగిలింతలు జ్ఞాపకాలతో నిండిపోయింది.
25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నప్పటికీ స్నేహంలో మాత్రం ఎలాంటి దూరం రాలేదనే అనుభూతిని ప్రతి ఒక్కరూ వ్యక్తం చేశారు.

**మళ్లీ బాల్యానికి తీసుకెళ్లిన జ్ఞాపకాలు..**

ఈ అలుమ్ని మీట్ కేవలం ఒక సాధారణ రీయూనియన్‌గా కాకుండా పూర్వ విద్యార్థులందరినీ వారి బాల్య జ్ఞాపకాలలోకి తీసుకెళ్లిన ఒక అపూర్వ అనుభూతిగా నిలిచింది. పాఠశాల రోజుల నాటి ఫోటోలు, తరగతి గది జ్ఞాపకాలు, స్నేహితులతో గడిపిన క్షణాలు ఆటలు సరదా సంఘటనలు ఉపాధ్యాయుల బోధనలు పాఠశాల జీవితంలోని మధురానుభూతులను పూర్వ విద్యార్థులు పరస్పరం పంచుకున్నారు.
ఒక్కో ఫోటో ఒక జ్ఞాపకాన్ని తిరిగి తెచ్చింది. ఒక్కో పలకరింపు ఒక పాత కథను గుర్తు చేసింది. 25 ఏళ్ల దూరాన్ని ఒక్క క్షణంలో చెరిపేసింది. "గుర్తుందా...?" అంటూ ప్రారంభమైన ఎన్నో సంభాషణలు చిన్ననాటి నవ్వులను అల్లరిని స్నేహాలను మరోసారి సజీవం చేశాయి.

**జిల్లా కలెక్టర్, ఎస్పీ శుభాకాంక్షలు..**

ఈ సిల్వర్ జూబ్లీ అలుమ్ని మీట్ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ నిర్వాహకులకు, పూర్వ విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఇంతటి ఆత్మీయమైన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పాత విద్యా సంస్థలతో గురువులతో స్నేహితులతో ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు నేటి తరానికి కూడా విలువైన స్ఫూర్తిని అందిస్తాయని వారు అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ గణేష్ కుప్పాల మొత్తం నిర్వాహక బృందాన్ని వారు ప్రత్యేకంగా అభినందిస్తూ కశు భాకాంక్షలు తెలియజేశారు.

**గురువులకు ఘనమైన గౌరవం..**

ఈ సమ్మేళనంలో పాల్గొన్న 10 మందికి పైగా మాజీ ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు ప్రత్యేక గౌరవం, కృతజ్ఞతలు తెలిపారు.
25 సంవత్సరాల తర్వాత తమ విద్యార్థులను ఒకే వేదికపై, జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడిన వ్యక్తులుగా, తమ కుటుంబాలతో కలిసి చూడటం ఉపాధ్యాయులకు ఎంతో గర్వాన్ని, ఆనందాన్ని కలిగించింది.
తమ పాత విద్యార్థులను చూసిన వెంటనే పాఠశాల రోజుల జ్ఞాపకాలు ఒక్కసారిగా గుర్తుకు వచ్చాయని, అప్పటి చిన్నారులు నేడు జీవితంలో వివిధ రంగాల్లో ఎదిగి కుటుంబాలతో స్థిరపడిన తీరు తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఉపాధ్యాయులు భావోద్వేగంతో తెలిపారు.
మా విద్యార్థులను ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఇలా ఒకే చోట చూడటం మా జీవితంలో ఒక ప్రత్యేకమైన అనుభూతి. వారు మమ్మల్ని గుర్తు పెట్టుకుని మమ్మల్ని ఇంత ఆత్మీయంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం మా ఉపాధ్యాయ జీవితానికి లభించిన గొప్ప గౌరవం అని పలువురు ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.
అలాగే గణేష్ కుప్పాల ఆయనతో కలిసి పనిచేసిన మొత్తం నిర్వాహక బృందం చేసిన కృషిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.
ఇంతమంది పూర్వ విద్యార్థులను, ఉపాధ్యాయులను, కుటుంబ సభ్యులను సమన్వయం చేసి ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా కలిపిన తీరు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.
గణేష్ కుప్పాల చొరవ పట్టుదల సమన్వయం వల్లే ఇంతటి భారీ స్థాయిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం సాధ్యమైందని, ఈ కార్యక్రమం కేవలం ఒక రీయూనియన్ కాకుండా తమ గురు--శిష్య బంధాన్ని మరోసారి సజీవం చేసిన అద్భుతమైన సందర్భంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

**కుటుంబ సభ్యుల భాగస్వామ్యంతో మరింత ప్రత్యేకంగా...**

పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడంతో సమ్మేళనం మరింత ఆత్మీయంగా మారింది.
పాత స్నేహితులను మాత్రమే కాకుండా వారి కుటుంబాలను కూడా ఒకరికొకరు పరిచయం చేసుకునే అవకాశం లభించింది. దీంతో 1999--2000 బ్యాచ్ స్నేహబంధం ఒక తరం నుంచి మరో తరానికి విస్తరించినట్లుగా ఈ కార్యక్రమం నిలిచింది.

**గ్రూప్ ఫోటో, జ్ఞాపకాల సందడి..**

ప్రత్యేకంగా నిర్వహించిన గ్రూప్ ఫోటో సెషన్ కార్యక్రమంలో అత్యంత గుర్తుండిపోయే ఘట్టంగా నిలిచింది. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు కలిసి ఫోటోలు దిగుతూ తమ సిల్వర్ జూబ్లీ జ్ఞాపకాలను పదిలపరుచుకున్నారు. పాత పాఠశాల ఫోటోలను ప్రస్తుత సందర్భంతో కలిపి జ్ఞాపకాలను పంచుకోవడం అందరిలోనూ ప్రత్యేకమైన భావోద్వేగాన్ని కలిగించింది. స్నేహం, జ్ఞాపకాలు, ఆనందంతో నిండిన రోజుగా మిగిలిపోయింది.

## వ్యాధులపై వైద్య శాఖ వార్.. ఆలుబాకాలో ఇంటింటికీ ఆరోగ్య తనిఖీలు!



**జ్వరాలకు జీరో టాలరెన్స్.. ఆలుబాకాలో మలేరియా--టీబీపై వైద్య శాఖ స్పెషల్ డ్రైవ**

**వ్యాధులు విజృంభించేలోపే అప్రమత్తం..**

**ఆలుబాకాలో వైద్య బృందం ఇంటింటి సర్వే!**

**దోమలకు చెక్.. క్షయవ్యాధికి బ్రేక్..**

**ఆలుబాకాలో వైద్య శాఖ ముమ్మర చర్యలు!**

**వెంకటాపురం, ఆగస్టు 11 భద్రాద్రి న్యూస్**

సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య శాఖ అప్రమత్తమైంది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాకా గ్రామంలో మలేరియా, క్షయవ్యాధుల నిర్మూలనే లక్ష్యంగా వైద్య బృందం ఇంటింటికీ వెళ్లి విస్తృత ఆరోగ్య సర్వే నిర్వహించింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి సమక్షంలో ఈ కార్యక్రమం చేపట్టారు.
గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించిన వైద్య సిబ్బంది మలేరియా నిర్ధారణ కోసం రక్తపూత నమూనాలు సేకరించి, ఆర్‌డీటీ (రాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్) పరీక్షలు నిర్వహించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు 'డ్రై డే' కార్యక్రమం చేపట్టి, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.
అదేరోజు జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. రెండు వారాలకు పైగా దగ్గు, రాత్రిపూట జ్వరం, తేమడాలో రక్తం పడటం, బరువు తగ్గడం, రాత్రిపూట అధిక చెమటలు పట్టడం, ఆకలి మందగించడం వంటి క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి పరీక్షలు చేశారు. మొత్తం 62 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, హెచ్‌ఈఓ కోటిరెడ్డి, వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం ధనలక్ష్మి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ మోహన్ కృష్ణ, చిన్న వెంకటేష్, టీబీ అలర్ట్ ఇండియా కోఆర్డినేటర్ రాజు, ఎక్స్‌రే టెక్నీషియన్ సంతోష్, కమ్యూనిటీ మొబిలైజర్ విజయ్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు.
"వ్యాధి బారిన పడిన తర్వాత చికిత్స కోసం పరుగులు తీయడం కంటే... ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే నిజమైన రక్షణ" అనే సందేశంతో వైద్య శాఖ చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఆరోగ్యంపై నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడుతుందని, ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉంటేనే మలేరియా, క్షయవ్యాధుల వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా అరికట్టవచ్చని వైద్య అధికారులు స్పష్టం చేశారు.

# స్కాలర్‌షిప్స్ సాధనకై ఈ 13న జరిగే ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి




**– ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మంద నాగకృష్ణ**

**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 11 (భద్రాద్రి న్యూస్)** : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కొరకై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13న జిల్లాలో జరిగే ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద నాగకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.10,814 కోట్లు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయిబర్స్‌మెంట్స్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో నిధులు అందలేదని విమర్శించారు. ప్రభుత్వ నిధులు విడుదల చేయకపోవడంతో ఆ భారాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై మోపడం అన్యాయమన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బకాయిలు విడుదల చేయకపోవడంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఉన్నత విద్యను పేద విద్యార్థులకు అందుబాటులో ఉంచాలంటే స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ను ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేసే విధంగా, శాశ్వతమైన నిధుల విడుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు నాహిద్ పాషా, శ్రావణ్, మాహీర్ పాల్గొన్నారు.